ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 01 సంచిక -345 పేజీలు - 08 వెల - 06/-
గురువారం 20 మార్చి 2025

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

## ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్
## వైద్య పరీక్షల కోసం తరలింపు



**ఫ్లోరిడా,మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):** ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. మిగతా2లో...

# రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్

- శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- సభలో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం
- సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని వ్యాఖ్య



**మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. మిగతాది 2లో...

# వైకాపాకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత
- పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన


2లో

# ఎపి అభివృద్ధికి సహకారం అందించాలి



## బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం....

- చంద్రబాబును ప్రశంసించిన బిల్ గేట్స్
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- బిల్ గేట్స్ తో కీలక సమావేశం
- కీలక రంగాల్లో సహకారంపై లోతైన చర్చ
- ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువర్గాలు



**న్యూఢిల్లీ,మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. దిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మిగతాది 2లో...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించదగిన పరిష్కారాలను అనుసంధానించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి.ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది.

# ప్రత్యేకంగా ఒక భాషను ఏ రాష్ట్రం పైనా బలవంతంగా రుద్దడం లేదు: కేంద్రం

మూడు భాషలను ఆయా రాష్ట్రాలు, ప్రాంతాలు, విద్యార్థులే నిర్ణయించుకోవాలని వెల్లడి


2లో



2లో

# పర్యావరణహిత రవాణాకు పెద్దపీట.

అశోక్ లేలాండ్ బస్ తయారీ యూనిట్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
విజయవాడ సమీపంలో అశోక్ లేలాండ్ బస్సు కర్మాగారం ప్రారంభం
75 ఎకరాల్లో డీజిల్, ఎలక్ట్రిక్ బస్సుల తయారీ.



# మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానుల ఘరానా మోసం

- మినరల్ వాటర్ పేరుతో బోరు నీరు సరఫరా
- మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు
- ఉభయ కర్నూలు నంద్యాల జిల్లాలో లెక్కకు మించి వాటర్ ప్లాంట్లు
- ప్రజల ఆరోగ్యంతో జలగాటం

8లో

# నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం



- గత ప్రభుత్వ హయాంలో దిగజారిన ప్రమాణాలు
- టీచర్ల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం నిషేధం
- నాణ్యమైన విద్యను అందించేలా పక్కాగా చర్యలు
- మండలిలో విద్యావ్యవస్థపై వాడీవేడీ చర్చ
- మంత్రి లోకేశ్, బొత్స మధ్యమాటల యుద్ధం

**అమరావతి,మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):** పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారుమిగతాది 2లో...



ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
గురువారం 20 మార్చి 2025

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

(మొదటి పేజి తరువాయి)

కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భుమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

(మొదటి పేజి తరువాయి)

వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెట్టనున్నారు.కాగా, గేట్స్ ఫౌండేషన్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వామ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# రూ. 3 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్

(మొదటి పేజి తరువాయి)

గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు.

# ప్రత్యేకంగా ఒక భాషను ఏ రాష్ట్రం పైనా బలవంతంగా రుద్దడం లేదు: కేంద్రం

(మొదటి పేజి తరువాయి)

ఏ రాష్ట్రం పైనా ప్రత్యేకంగా ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర సహాయ మంత్రి సుకాంత మజుందర్ వెల్లడించారు. త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ అంశం రాజ్యసభలో చర్చకు వచ్చింది.

ఈ సందర్భంగా సుకాంత మజుందర్ మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) లో భాగంగా విద్యార్థులు నేర్చుకోవాల్సిన మూడు భాషలను ఆయా రాష్ట్రాలు, ప్రాంతాలు, విద్యార్థులే నిర్ణయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రాలపై ఒక భాషను బలవంతంగా అమలు చేయడమనే ప్రశ్నే తలెత్తదని ఆయన స్పష్టం చేశారు.త్రిభాషా సూత్రంలో మూడు భాషల్లో రెండు భారతీయ భాషలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ నిబంధనలు, రాష్ట్రాల ఆకాంక్షల మేరకు త్రిభాషా సూత్రాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బహు భాషావాదాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా త్రిభాషా సూత్రం అమలు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# పర్యావరణహిత రవాణాకు పెద్దపీట.

## అశోక్ లేలాండ్ బస్ తయారీ యూనిట్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్






**అమరావతి,మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు విజయవాడ సమీపంలోని మల్లవల్లిలో అత్యాధునిక అశోక్ లేలాండ్ బస్సు తయారీ కర్మాగారాన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోందని వెల్లడించారు. 75 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ కర్మాగారం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక మైలురాయి కానుందని లోకేశ్ పేర్కొన్నారు. ఇక్కడ డీజిల్ మరియు ఎలక్ట్రిక్ బస్సులు ఉత్పత్తి చేస్తారని.... అశోక్ లేలాండ్ ప్లాంట్ ద్వారా ఉద్యోగాల కల్పన జరుగుతుందని, నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందని లోకేశ్ వెల్లడించారు. పర్యావరణ అనుకూల రవాణాకు ఊతమిస్తూ, ఆంధ్రప్రదేశ్ కోసం స్విచ్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సును స్వీకరించడం జరిగిందని... ఇది సుస్థిర రవాణా దిశగా ఒక పెద్ద ముందడుగు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ లేలాండ్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

**గోకుల్ మిషన్ కింద**
**రూ.3,400 కోట్ల కేటాయింపు**
**అసోంలో రూ. 10,601 కోట్ల**
**పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్**
**మహారాష్ట్రలో ఆరులేన్ల**
**గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం**
**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**



**న్యూఢిల్లీ,మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):**
పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# వైకాపాకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

## రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత - పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన

**అమరావతి,మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):**
వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ



నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు- వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు- తెలుస్తోంది. శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా ఛైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు- చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. ఛైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను ఛైర్మన్ ఆమోదించలేదు. దీనిపై స్పందించిన ఛైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

# నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం

(మొదటి పేజి తరువాయి)

. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో -టె-క్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు.



సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటు-ంది. తెలుగు మీడియంతో పాటు- ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80??? మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటు-లోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలని ప్రశ్నించారు. కొత్త విద్యావిధానాన్ని కాషాయీకరణ చేశారంటూ వైకాపా ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. సిలబస్‌ను భాజపా కాషాయీకరణ చేసిందన్నారు. హిందూ మతం, హిందూ దేవుళ్ల అంటూ పలు అంశాలు పెట్టారన్నారు. రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాషాయీకరణ ప్రకారం సిలబస్ మార్పు చేశారనడం సరికాదని పేర్కొన్నారు. అనవసర ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. విద్యలోకి రాజకీయాలు, మతాన్ని తీసుకొచ్చి వివాదాస్పదం చేయవద్దు. రాష్ట్రంలో 7-8 వేల స్కూళ్లలో 'వన్ క్లాస్ వన్ టీ-చర్' విధానం తెస్తాం. హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. మాతృభాషను ప్రోత్సహించండి.. కాపాడాలని కేంద్రం తెలిపిందని లోకేశ్ చెప్పారు. వైకాపా సభ్యుడి మాటలు తప్పుగా ఉంటే వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని బొత్స సత్యనారాయణ కోరారు. దీన్ని మంత్రి లోకేశ్ స్వాగతించారు. గత ప్రభుత్వంలో ఐబీ రిపోర్టు కోసం రూ.5 కోట్లు- ఖర్చు పెట్టారు.. ఎక్కడ అమలు చేశారో చెప్పాలి. అప్పట్లో టోఫెల్‌కు రూ.60 కోట్లు- ఖర్చు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యా శాఖలో సంస్కరణలు చేపట్టాం. మోడల్ స్కూళ్లు ఏర్పాటు- చేసి విద్యాప్రమాణాలు పెంచుతున్నాం. పాఠశాలల్లో రేటింగ్స్ విధానం అమలు చేస్తాం. 'మన బడి- మన భవిష్యత్తు' కింద మౌలిక వసతులు కల్పిస్తాం' అని లోకేశ్ వివరించారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ లో అన్ని విభాగాల హెచ్వోడీస్ లతో సమీక్ష

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ లో అన్ని విభాగాల హెచ్వోడీస్ లతో సమీక్ష...డా.కె.వెంకటేశ్వర్లు,ఆసుపత్రి సూపరింటెండెంట్

**కర్నూలు ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ లో వివిధ విభాగాల హెచ్ ఓడిలతో ఐవిఆర్ఎస్,ఎన్టీఆర్ వైద్య సేవ,ఈ హాస్పటల్,పలు అంశాలపై బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించిన ఇంప్లిమెంటేషన్ ప్రాపర్ గా జరిగేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్ ఓ డిలకు ఆదేశించారు.ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ చేయడానికి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు.అనంతరం ప్రతి విభాగపు ప్రొఫెసర్ ను నోడల్ ఆఫీసర్ గా ఉండి రెగ్యులర్గా ఒపి,ఐ పి,డిశ్చార్జ్ డేటాను ఈ హాస్పిటల్ లో అప్లోడ్ చేయడానికి హౌస్ సర్జన్స్,పీజీలు,నర్సింగ్ సిబ్బంది సేవలను వినియోగించుకొనేలా చూసుకోవాలని,ప్రతిరోజు ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్,మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు.(ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) ఐవిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సిస్టంలోని ముఖ్యంగా వైద్యులు,వైద్యసిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో వైద్యులు,సిబ్బంది సమయపాలన ఉండాలని అన్నారు. పేషంట్స్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి.పేషెంట్ కు సంబంధించిన ఈ హాస్పిటల్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ను ప్రతిష్టకంగా అమలు చెయ్యాలి.ఇందులో భాగంగా క్యాజువాలిటీ,ఐపి,ఓపీలు బర్త్ మరియు డెత్,ఫార్మసీ మాడ్యూల్, డయాగ్నస్టిక్ సంబంధించిన రికార్డులను ప్రతిష్టకంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధించిన హెచ్వోడిలకు ఆదేశించారు.అనంతరం దశలవారీగా ఆయా విభాగాలకు సంబంధించిన





ఆడిట్ చేస్తామని చెప్పారు.క్యాజువల్టికి వచ్చే పేషంట్లకు ఇమ్మీడియట్ గా అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకోని వారికి ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. క్యాజువాలిటీలోని (ఎల్లో జోన్) మరమ్మత్తులు పూర్తయ్యాయి.త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. క్యాజువాలిటీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేనియెడల వారిపై వేటుకు రంగం సిద్ధమన్నారు.ఆసుపత్రిలో ఆయా విభాగాలలో ఉండే పేషెంట్లకు సంబంధించిన ఖరీదైన మందులకు ఇండెంట్ పెట్టేటప్పుడు సంబంధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు సిగ్నేచర్ ఉండేలా చూసుకోవాలన్నారు.ఎస్ ఐసియు విభాగంలో అడ్మిషన్ లో డెత్ అయిన కేసులకు ఆయా విభాగాల హెచ్ ఓడి సిగ్నేచర్ తో పాటు రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని అన్నారు.గైనిక్ విభాగంలో శిశు ఆధార్ సంబంధించిన రూమ్ ను పరిశీలించాలని గైనిక్ హెచ్వోడికి ఆదేశించారు.ఆసుపత్రిలో ఎమర్జెన్సీ మెడిసిన్ అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఒపి విభాగాలలో సమయపాలన పాటించాలని, లేనిఎడల వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో పలు ఓపి విభాగాలకు సర్ప్రైజ్ విజిట్ చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, డా.సీతారామయ్య, కేఎంసీ వైస్ ప్రిన్సిపల్,డా.రేణుక దేవి, ఆసుపత్రి సిఎస్ ఆర్ ఎంఓ డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీలు డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల,హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్,డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**52 సెంటర్లలో 10106 పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులు.**

**పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా తిరగడానికి అనుమతి లేదు.**



**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్)** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జరిగే పదవ తరగతి పరీక్షల ఈనెల 21వ తారీకు నుండి ఏప్రిల్ నాలుగవ తారీకు వరకు 52 సెంటర్లలో 10106 విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ ( 144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. కావున పరీక్షా కేంద్రాల 200 మీటర్ల వరకు ఎవరు గుమికూడి ఉండకుండా ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులకు, డీజేలతో, ఊరేగింపులకు, ధర్నాలకు, ప్రచారాలకు అనుమతులు లేవని తెలియజేశారు. పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాలలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ దుకాణాలను మూసివేసి ఉంచాలని తెలిపారు. పట్టణంలో విద్యార్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ సిబ్బంది ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రశ్న పత్రాలు అందజేయ క్రమంలో సరైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష పూర్తి అయి, తిరిగి జవాబు పత్రాలు వెళ్లే వరకు బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ద్వారా నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణంలో పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసు పెట్రోలింగ్ పార్టీలు గస్తీ నిర్వహిస్తూ ఉంటాయని, లేనిచో డయల్ 100 ను వినియోగించుకోవాలని సూచించారు.

# అనధికారికంగా ప్రభుత్వ సైరన్, ఇతర స్టిక్కర్ లు ఉపయోగిస్తే కఠినచర్యలు...

## రవిచంద్ర,జంగారెడ్డిగూడెం డీఎస్పీ



**ఏలూరు క్రైం ప్రతినిధి మార్చి 19 ( రిపబ్లిక్ న్యూస్):** అనధికారికంగా ప్రభుత్వ సైరన్,ఇతర స్టిక్కర్ లు ఉపయోగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర హెచ్చరించారు.ఈ మేరకు సిఎంఒ స్టిక్కర్స్ వేసుకొని హల్ చల్ చేసిన ఉరకరణం జగన్నాథరావును తడికలపూడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సిఎంఒ స్టిక్కర్స్ పై డీఎస్పీ రవిచంద్ర ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు.విచారణలో సిఎంఒ స్టిక్కర్ నకిలీది కావడంతో జగన్నాథరావు ను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ ఎవరైనా అనధికారికంగా సైరన్,ప్రభుత్వానికి చెందిన ఇతర గుర్తింపు స్టిక్కర్లని వేసుకొని తిరిగితే ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు.ఇప్పటికే పలు కేసుల్లో ఉరకరణం జగన్ నిందితుడుగా ఉన్నట్లు చెప్పారు.కామవరపుకోటలో ఒక స్కూల్ అనుమతుల కోసం రూ.5లక్షలు డిమాండ్ చేశాడన్నారు.నగదు ఇవ్వకపోతే స్కూల్ పై ఫిర్యాదు చేసి మూసివేస్తానని బెదిరింపులకు దిగినట్లు పేర్కొన్నారు.దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడు జగన్ ను అరెస్ట్ చేసి చింతలపూడి కోర్టులో హాజరు పరచిన అనంతరం రిమాండ్ కి తరలించారు.

# గోనెగండ్ల మండల పరిధిలోని గ్రామాలలో

## పాఠశాల భవనాల నిర్మాణం పూర్తి చేయాలి.- ఎస్ఎఫ్ఐ డిమాండ్.

**కర్నూలు ప్రతినిధి మార్చి 19(రిపబ్లిక్ న్యూస్)**
భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ ఎఫ్ ఐ) గోనెగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వేముగోడు, పుట్టపాశం, కైరవాడి , కులమాల , చిన్న మరివిడు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించి మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్, గోనెగండ్ల మండల అధ్యక్షులు పవన్ తేజ. గోనెగండ్ల మండల పరిధిలో ఉన్న గ్రామాలలో పాఠశాలల భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణం కాలేదు. మండలంలోని పాఠశాలలలో విద్యార్థులకు అనుగుణంగా సరైన గదులు లేవు. గదులు లేక విద్యార్థులు చెట్టు కింద పాఠశాల ఆభరణలో చదువుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఈ మధ్యకాలం పోల కల్లులో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడానికి గదులు లేక మైదానంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తే చెట్టు కూలీ విద్యార్థిని





మృతి చెందింది. అందుకే పాఠశాలల భవనాల నిర్మాణం పూర్తి చేసే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చేయాలి. భవనాల నిర్మాణం ప్రారంభించి మధ్యలో వదిలేయడం వల్ల ప్రజాధనం



దుర్వినియోగం అవుతుంది. ప్రభుత్వం వెంటనే నిర్మాణంలో ఉన్న పాఠశాలల భవనాలకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి. అధికారులు ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి పాఠశాల భవనాలు త్వరగా పూర్తి చేయాలి.లేనియెడల విద్యార్థులను కలుపుకొని ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వినయ్ ,విక్రం, అన్నమయ్య పాల్గొన్నారు

# ఏప్రిల్‌లో పెళ్లిల్లే...పెళ్లిళ్లు...

## ముహూర్తాలు కుదరడం చాలా అరుదు...

### ఏప్రిల్‌లో పెళ్లిల్లే...పెళ్లిళ్లు...



**అమరావతి:: ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):**పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే సాధారణంగా ఒక నెలలో రెండు,మూడు,మాక్సిమం ఐదు ముహూర్తాలు ఉంటాయి.కాని ఈ ఏప్రిల్ నెలలో వచ్చినన్ని ముహూర్తాలు గతంలో ఎప్పుడూ వచ్చి ఉండవు.ఆ పెళ్లి ముహూర్తాల తేదీలు,సమయాలు, పండితుల సలహాలు తెలుసుకుందాం...ఎవరింట్లో అయినా శుభకార్యం చేయాలంటే ముహూర్తం చూడటం మన సంప్రదాయం.ముఖ్యంగా పెళ్లిళ్లకు కచ్చితంగా శుభ ముహూర్తం చూస్తారు.కొంతమంది ముహూర్తం కుదరలేదని నెలల తరబడి పెళ్లిళ్లు వాయిదాలు కూడా వేస్తారు.ముహూర్తాలకు అంత ప్రత్యేకత ఉంది. మరి ఏప్రిల్,2025లో పెళ్లి ముహూర్తాలు అధికంగా ఉన్నాయి.హోలీ వేడుకల సందర్భంగా కొన్ని రోజుల వరకు ముహూర్తాలు ఉండవు.ముఖ్యంగా పెళ్లిళ్లు చేయడానికి ఈ సమయం మంచిది కాదు.ఎందుకంటే ప్రస్తుతం మూఢం నడుస్తోంది.ఈ సమయంలో శుభకార్యాలు చేయకూడదు.ఈ మూఢం అయిపోయే నాటికి ఏప్రిల్ నెల ప్రారంభమవుతుంది.

# దత్తత జిల్లాకు దక్కని ధనం

**రాష్ట్ర బడ్జెట్ లో ఆదిలాబాద్ కు అన్యాయం**

**ముఖ్యమంత్రి దత్తత జిల్లా ఆదిలాబాద్ కి**

**ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామం పిప్రి కి బడ్జెట్ లో గుండు సున్నా**

**బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్**

**ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):-** అసెంబ్లీలో పొందుపరిచిన ఆర్థిక సంవత్సరం 2025 - 26 రాష్ట్ర బడ్జెట్ లో దత్తత జిల్లాకు ఈసారైనా ప్రత్యేక నిధులు కేటాయిస్తారని ఎదురు చూశామని కానీ దత్తత జిల్లాకు ధనం దక్కలేదని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. భట్టి విక్రమార్క పొందుపరిచిన బడ్జెట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దత్తత జిల్లా ఆదిలాబాద్ కు అన్యాయం జరిగిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నవంబర్ 25న ఆదిలాబాద్ లో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొత్త ప్రభుత్వంలో ఈ ఆదిలాబాద్ జిల్లాను ఇందిరమ్మ రాజ్యం దత్తత తీసుకుంటుందని మాట ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి తర్వాత ఇంద్రవెల్లిలో నాగోబా దర్శనానికి 2024 ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ఎన్నికల సమయంలో మాటిచ్చినం అని రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం అభివృద్ధి చేస్తామని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా 2 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్లు కేటాయించిన ఆదిలాబాద్ జిల్లాకి మాత్రం ఒక్క రూపాయి కూడా దక్కలేదని మజర్ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో విద్య ఉపాధి కొరకు మంజూరు అయిన ఇంజినీర్ కళాశాల, వ్యవసాయ కళాశాల, ఐటీ టవర్ అన్ని కేసీఆర్ ప్రభుత్వంలోనే వచ్చాయని మరి కాంగ్రెస్ దత్తత జిల్లాను ఏం అభివృద్ధి చేసినట్టు అని ప్రశ్నించారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి కేటాయించిన నిధుల లాగే ఆదిలాబాద్ జిల్లాకు కూడా మంజూరు చేసి అభివృద్ధి చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. కొడంగల్ డేవేలప్మెంట్



అతారిటీ లాగే ఆదిలాబాద్ జిల్లాను సైతం ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ ప్రజలను ఓట్ల కోసం మాత్రమే వాడుకోకుండా కొడంగల్ ను ప్రత్యేక నిధులు మంజూరు చేసి మోడల్ నియోజకవర్గం చేస్తానని జీవో నం. %మీా. చీశీ%. 14 ను విడుదల చేశారని మరి ఆదిలాబాద్ జిల్లాను ఎందుకు పట్టించుకోవట్లేదు అని ప్రశ్నించారు.

# స్మార్ట్ మీటర్ల పై ధర్నా

**కర్నూలు ప్రతినిధి**
**మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్)**
కర్ణాటక ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల పైన బెంగళూరులోధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఎలక్ట్రికల్ ఫెడరేషన్ వారిని పరామర్శించి ధర్నా లో పాల్గొన్నారు.



ఆల్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షులు డివి సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రావు ట్రెజరర్ పాలరాజు (కర్నూలు) కమిటీ మెంబర్ హరి మరియు నారాయణ ఈకార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండండి -ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్





జిల్లా పరిధిలోని కోవెలకుంట్ల గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ హెచ్చరించారు. మండలంలోని భీమునిపాడులో గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఆధిపత్యాల పోరులో గొడవలకు దిగి విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని వీటివలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.తమ కుటుంబాలలో పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్న వారు ఉన్నారని వారికి ఏదైనా ఉద్యోగం వచ్చినప్పుడు కచ్చితంగా పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుందని ఆ కుటుంబంలో ఎవరి పైన అయినా కేసులు ఉంటే సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదున్నారు. పోలీస్ కేసులు ఉంటే తమ పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీరు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని, అలాగే నీకు బ్యాంకు నుండి లోన్ శాంక్షన్ అయిందని మీ ఫోన్ కు ఓటిపి వస్తుంది చెప్పమని అడుగుతారు కనుక మీరు ఓటిపి వివరాలను వారికి తెలుపకూడదని చెప్పారు. అలా ఎవరైనా చెప్తే మీ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఖాళీ అవుతాయని అటువంటప్పుడు అప్రమత్తంగా ఉండి 1930కి ఫోన్ చేసి పోలీసులకు వివరాలు తెలిపితే సైబర్ నెరగాళ్ల అకౌంటును సీజ్ చేయడం జరుగుతుందని తద్వారా మీ డబ్బును మీ అకౌంట్లోకి జమ చేసే వీలు ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయని ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పోలీసుల నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ హనుమంతు నాయక్, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాములపాడులోని 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎస్సై కే.సురేష్ బాబు






**పాములపాడు మార్చి 19 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడులోని, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న ఏపీ మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్ కేంద్రాలను మండల తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎస్సై- కే.సురేష్ బాబు లు పరిశీలించారు. ఈ సందర్భంగా పాములపాడు మండల తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎస్ఐ- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో ఎటువంటి సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు, విద్యార్థుల ఆరోగ్య సమస్యల కొరకు హెల్త్ సిబ్బందిని నియమించడం మొత్తానికి ప్రశాంతంగా పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లా పరిషత్ హై స్కూల్ లో- 200 మంది విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ లో -230 మంది విద్యార్థులు రాస్తున్నారన్నారు. ఈ పరీక్షలు మార్చి-17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12: 30 వరకు ఉంటుందన్నారు. ఈ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి-17వ తేదీ మొదటి (లాంగ్వేజ్) తెలుగు పరీక్ష జరిగిందని, ఈరోజు(19వ తేదీ) (సెకండ్ లాంగ్వేజ్) హిందీ పరీక్ష జరిగిందని, 21వ తేదీ ఇంగ్లీష్, 24వ తేదీ మ్యాథమెటిక్స్, 26వ తేదీ ఫిజిక్స్, 28వ తేదీ బయాలజీ, 31వ తేదీన సోషల్ పరీక్షతో ముగిస్తాయన్నారు. విద్యార్థులందరూ కూడా నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో పరీక్ష టైమింగ్ పూర్తిగా వినియోగించుకొని, మొదట గుర్తు ఉన్న క్వశ్చన్ లకు ఆన్సర్లు రాయాలని, తర్వాత గుర్తులేని క్వశ్చన్ లు గుర్తు చేసుకుని నిదానంగా రాయాలన్నారు. ఈ పరీక్షలు ప్రతి ఒక్క విద్యార్థికి పైకి ఎదగడానికి తొలిమెట్టని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ కానిస్టేబుల్ రామేశ్వరయ్య, కృష్ణారెడ్డి, కానిస్టేబుళ్లు టావేశ్వర్, రసూల్, మహిళ కానిస్టేబుల్లు ఎగ్జామినేషన్ చీఫ్ లు, ఇన్విజిలేటర్లు, రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి వచ్చి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కంటిచూపును కోల్పోయిన మాబాషా కుటుంబానికి ఆర్థిక సహాయం




**నంద్యాల మార్చి 19( రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో మార్చ్ 9 వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయం సాధించడంతో క్రికెట్ సంబరాల్లో చోటుచేసుకున్న దుర్ఘటనలో తోపుడు పండ్ల వ్యాపారి మాబాషా కంటిచూపును కోల్పోయారు. వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్ పడటంతో స్కూటీ పై ఆగడంతో అక్కడే బాణసంచా కాల్చడంతో గాయపడిన మాబాషాను స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, ఇన్ఫెక్షన్ వ్యాప్తి నివారించేందుకు తక్షణమే ఆపరేషన్ చేసి కంటిని తొలగించాల్సి వచ్చింది.ఈ విషాదకర సంఘటన తెలుసుకున్న వెంటనే రాష్ట్ర మంత్రి ఫరూక్ కుమారుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆసుపత్రికి చేరుకుని, నేరుగా వైద్యులతో మాట్లాడి మాబాషా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎన్ఎండి ఫిరోజ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, శ్రీ వాసవి యువసేన సేవా సమితి ఫౌండర్ అధ్యక్షులు, పి ఏ వి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ఇరుపక్షాలతో మాట్లాడి రాజీ కుదిర్చి, మాబాషా కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. అదనంగా, ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఎన్ ఎం డి ఫిరోజ్ ఇచ్చారు.ఈ సంఘటన ఎంతో బాధాకరమని, కోల్పోయిన కంటిచూపును తిరిగి తీసుకురాలేమని కనీసం వారి కుటుంబానికి తోడుగా ఉండేలా ఆర్థిక సహాయం అందేలా కృషి చేయడం జరిగిందన్నారు అదేవిధంగా కంటి వైద్యుల సూచనలు మేరకు సాధ్యమైతే మబాషా కు కంటిని అమర్చేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థికంగా, మానసికంగా ధైర్యంగా ఉండాలని తోడుగా నిలిచిన ఎన్ఎండి ఫిరోజ్, పబ్బతి వేణుగోపాల్ ,మేడ మురళీధర్లకు మాబాషా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వచ్ఛత పనుల నిర్వహణపై అభిప్రాయం తెలుపండి

## - నగర ర్యాంకు మెరుగుదలకు సహకరించండి

## -నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు విజ్ఞప్తి



**కర్నూలు ప్రతినిధి మార్చి19(రిపబ్లిక్ న్యూస్)** నగరంలో రోజువారీ స్వచ్ఛత పనులపై నగర ప్రజలు తమ అభిప్రాయం తెలపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నగరాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య స్థితిగతులపై మదింపు జరిపి ర్యాంకులు ప్రకటిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని, కర్నూలు నగరం ఆరంభంలో 221వ ర్యాంకులో ఉండగా, ప్రజలందరి భాగస్వామ్యంతో పురోగతి సాధించుకుంటూ, గత సంవత్సరానికి 32వ ర్యాంకుకు చేరుకున్నదని పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది సింగిల్ డిజిట్ ర్యాంకు సాధించాలనే సంకల్పానికి నగరంలోని ప్రతి పౌరుడి సహకారం అవసరం అన్నారు. ఇందు కోసం స్వచ్ఛ సర్వేక్షన్ వెబ్‌సైట్ **https://sbmurban.org/feedback** ను ఓపెన్ చేసి స్వచ్ఛతకు సంబంధించి పది ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలరని కోరారు. కర్నూలు నగర ర్యాంకును జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రతి పౌరుడు ఫిడ్‌బ్యాక్ నమోదు చేయాలని కమిషనర్ కోరారు.

# ఆహార నాణ్యత ప్రమాణాలపై కమిషనర్ ఆరా





**కర్నూలు ప్రతినిధి మార్చి19(రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత ప్రమాణాలపై నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రజలను ఆరా తీశారు. మంగళవారం కలెక్టరేట్, పాతబస్తీలోని అన్న క్యాంటీన్లను కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. అల్పాహారం చేయడానికి వచ్చిన ప్రజలను కమిషనర్ అప్యాయంగా పలకరించి, అల్పాహార రుచిని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ల వద్ద భోజన సమయం కన్నా ముందే స్వచ్ఛత పనులు చేపట్టాలని, ఆహార నాణ్యత విషయంలో రాజీ పడొద్దని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. తప్పనిసరిగా మెనూ పాటించాలని, సమయం ముగిసేవరకు కారం అందించాలని పేర్కొన్నారు.

# గర్భిణులకు అవసరమైన పరీక్షలు చేయాలి



**డోన్ ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):** లద్ధగిరి ప్రాథమిక ఆరోగ్యాన్ని సంచార చికిత్స కార్యక్రమం అధికారి డాక్టర్. రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు,అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ లో భాగంగా గర్భిణీలకు అవసరమైన పరీక్షలు చేయాలనీ ఆ వివరాలు మాత శిశు కార్డులో రాయాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు, గర్భిణిల నమోదు,నెలనెలా వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలని,.హై రిస్క్ గర్భిణీలను ముందస్తుగా ఆసుపత్రుల్లో చేర్పించాలన్నారు, గర్భిణీ లకు పరిశుభ్రత పై బిడ్డ పుట్టిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించాలన్నారు.క్షేత్ర స్తాయి సిబ్బంది క్షేత్ర స్టయిలో పర్యటించి ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలన్నారు, జీవనశైలి వ్యాధులపై మరియు ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.క్షేత్ర స్తాయి సిబ్బంది క్షేత్ర స్టయిలో గర్భిణీ, శిశు ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని .సిబ్బంది సమన్వయ లోపం లేకుండా పనిచేస్తు ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందజేస్తున్న వైద్య,ఆరోగ్య సేవలను సమీక్షించినారు,.ఈ కార్యక్రమంలో వైద్యులు భాస్కర్ ,స్టాఫ్ నర్సులు జయకుమారి, పల్లవి, మహేశ్వరి మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్.పాల్గొన్నారు.

# ఈనెల 22న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలి పర్యటన



**కర్నూలు ప్రతినిధి మార్చి 19 ( రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లాలో బీజేపీ బలోపేతానికి దృష్టి పెట్టినట్లు ఆపార్టీ నాయకులు తెలిపారు. ఈనెల22న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్నారని పాణ్యం బీజేపీ ఇంచార్జ్ రామ మద్దిలేటి రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. పురంధరేశ్వరి కర్నూలు, ఆలూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో పర్యటిస్తారని ఆయన తెలిపారు. ఈసందర్భంగా భారీగా బీజేపీలో చేరికలు ఉన్నాయన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కృషి చేస్తున్నట్లు మద్దిలేటి రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో కొట్టె చెన్నయ్య, సోమశేఖర్, భార్గవ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు విద్యాసంస్థల బస్సులపై 8 కేసులు నమోదు

## ఉప రవాణా కమిషనర్ షేక్ డిటిసి కరీమ్

## ఫిట్నెస్,పొలేషన్,డ్రైవింగ్ లైసెన్స్ ల పై తనిఖీలు






**ఏలూరుజిల్లా :: ప్రతినిధి మార్చి 19( రిపబ్లిక్ న్యూస్)** ఏలూరు జిల్లాలోవిద్యాసంస్థల బస్సులపై 8 కేసులులు నమోదు ఉప రవాణా కమిషనరు షేక్.కరీమ్ ఆదేశాల మేరకు బుధవారం ఏలూరు జిల్లాలోని పలు విద్యా సంస్థల బస్సులను మోటారు వాహనాల తనిఖీ అధికారులు తనిఖీ చేశారు. ఫిట్నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన భీమా తదితర వాటిని పరిశీలించి, 8 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ కరీమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో వాహనాల తనిఖీ అధికారులు ఎస్.బి.శేఖర్, వై.సురేష్ బాబు, వై.ఎస్.వై.కళ్యాణి పాల్గొన్నారు.

# ఒంటిపూటబడుల నిర్ధిష్ట వేళలు తప్పకుండ పాటించాలి...

## ఎస్.శామ్యూల్ పాల్,జిల్లా విద్యాశాఖధికారి...



**కర్నూలు ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూటబడులను నిర్ధిష్ట వేళలు పాటించకుండా ఇస్టానుసారంగా నడిపితే చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.శామ్యూల్ పాల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లు తమ దృష్టికి వస్తే పాఠశాలల మూసివేతకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఒంటిపూట బడులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన సమయం ఖచ్చితంగా పాటించాలని ఆదేశించిన్నట్లు వారు తెలిపారు.

# రవాణారంగ కార్మిక హక్కులకై మార్చి 24న చలో ఢిల్లీకి కదలి రండి...

## కె.ప్రభాకర్,ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

## రవాణారంగ కార్మిక హక్కులకై మార్చి 24న చలో ఢిల్లీకి కదలి రండి

**ఎమ్మిగనూరు :: ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్)**

ఎమ్మిగనూరు పట్టణంలో చలో ఢిల్లీ జయప్రదం కొరకు సోమప్ప సర్కిల్ నందు ఆటో యూనియన్ సిఐటియు ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ యూనినార్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు బుధవారం జిల్లా జాత బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మికులను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్,ఆటో యూనియన్ నాయకులు మహబూబ్, సిఐటియు మండల కార్యదర్శి బి. రాముడు మాట్లాడుతూ రవాణా రంగంలో ఆటో టాక్సీ లారీ ప్రైవేట్ బస్సులు ఆర్టీసీ అనేక రంగాలు తీవ్ర సంక్షేమంలో



పడ్డాయి. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు భారత న్యాయ సంకిత సెక్షన్ 106 డాష్ వన్ బార్ 2 ఈ జీవోను రద్దు చేయాలి. జీవో నెంబర్ 21 రద్దు చేయాలి. చాలానా ధరలు రద్దు చేయాలి. రవాణా రంగ కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికులకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,ఆటోమేటిక్ సెంటర్లు టెస్టింగ్ ఏటిసి రద్దు చేయాలని, వాహనాల ఫిట్నెస్ ను ఆర్టిఏ ఆఫీసులోనే కొనసాగించాలని,సెన్సార్ విధానాన్ని రద్దు చేయాలని,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై మార్చ్,24న చలో ఢిల్లీ కార్యక్రమానికి రవాణా రంగంలో కార్మికులు ఎక్కువ సంఖ్యలో హాజరుకావాలని నాయకులు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నరసింహులు, రాఘవేంద్ర, బడేసాబ్,గిరిబాబు,బంగారప్ప,పి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో తిరుపతి కరపత్రాలు రిలీజ్ చేసిన మాల మహానాడు నాయకులు



**కర్నూలు ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్) :**కర్నూలు లో స్థానిక అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర మాల సంఘాల జేఏసీ నాయకులు, యాట ఓబులేసు జేఏసీ కన్వీనర్ హలో మాల చలో తిరుపతి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, మాలల్ని అణిచివేతకు గురి చేయాలని చూస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 341 వర్గీకరణ చేయడానికి కుదరదు అని తెలుపుతుందని రాజ్యాంగానికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేసి తన పంతం సాధించుకోవాలని చూస్తే మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాలలకి ప్రతి జిల్లాలో 10% రిజర్వేషన్ కల్పించాలని, పెరిగిన జనాభా దామాషా ప్రకారం 23% శాతానికి రిజర్వేషన్ పెంచి, మాలలకి ప్రతి జిల్లా వారిగా 15 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ను అసెంబ్లీలో తీర్మానం చేస్తే చంద్రబాబునాయుడు కు మాలలే తగిన బుద్ధి చెప్తారన్నారు. హలో మాల చలో తిరుపతి మాలల సింహ గర్జన కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు గౌరవ అధ్యక్షులు మాధవస్వామి, కో కన్వీనర్ నర్సప్ప , బేతంచెర్ల మద్దిలేటి , టౌన్ యూత్ లీడర్లు వెంకటేశ్వర్లు , మోహన్ , వి శ్రీను,సీనియర్ లీడర్ పెద్ద ఆనంద్, జయరాముడు, చెన్నకేశవులు, వెంకటయ్య, మాల యువకులు తదితరులు పాల్గొన్నారు

# టిడ్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలి

## -లబ్ధిదారులతో సమావేశాలు,సదస్సులు ఏర్పాటు చేస్తాం...

## ప్రభుత్వం స్పందించే వరకు పోరాటాలు నిర్వహిస్తాం...- కె.రామకృష్ణ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి






**కర్నూలు ప్రతినిధి మార్చి 19(రిపబ్లిక్ న్యూస్)**

పేదల కొరకు ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కర్నూలు నగర శివారులో నిర్మించిన టిడ్కో గృహాల సముదాయాన్ని పరిశీలించి,అక్కడ నివాసముంటున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కె.రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు 2017లో - పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో టిడ్కో పేరుతో నాణ్యతతో కూడిన గృహాలు నిర్మించడం జరిగిందన్నారు. కర్నూలు నగరంలో సుమారు 10,400 గృహాలు రూ.575కోట్లతో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 90శాతం పూర్తి అయిన గృహాలను అతరువాత 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో పాటు అద్దె చెల్లించలేక, లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కర్నూలు నగర శివారులో ఉన్న టిడ్కో గృహాలకు నీటి వసతి,డ్రైనేజి,రవాణా సౌకర్యం లేదన్నారు. అయితే ఇప్పటికే ఇంటి అద్దె చెల్లించలేని సుమారు 130మంది లబ్దిదారులు వారికి కేటాయించిన గృహాల్లో నివాసం ఉంటున్నారన్నారు. రాత్రి వేళల్లో విషసర్పాలు వస్తున్నాయని, నీళ్ళు రోజుమార్చి రోజు వస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే రేషన్ కోసం నగరంలోకి పోయి తెచ్చుకోవలసి వస్తుందని,రవాణా సౌకర్యం లేదని ఇక్కడ నివాసం ఉంటున్న లబ్దిదారులు చెపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇంటిని ర్మాణాల కోసం ఇప్పటి కే రూ.500 కోట్లు ఖర్చు చేసిందని,మరో రూ.100 కోట్లు ఖర్చుచేస్తే 10,400 గృహాలకు కావలసిన మౌళిక వసతులు కల్పించవచ్చున్నారు. ప్రభుత్వం వెంటనే టిడ్కో గృహాల్లో మౌళిక వసతులు కల్పించి లబ్దిదారులకు కేటాయించాలన్నారు. లేని పక్షంలో లబ్దిదారులను ఒక వేధిక మీదకు తీసుకు వచ్చి టిడ్కో గృహాలకు మౌళిక వసతులు కల్పించాలని,త్వరలోనే టిడ్కో గృహాల లబ్దిదారులతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక సదస్సు నిర్వహిస్తామన్నారు. టిడ్కో లబ్దిదారులకు పంపిణీ చేసేంత వరకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం టిడ్కో అధికారి రవికుమార్ గుప్తతో మాట్లాడి, టిడ్కో గృహాల మౌళిక వసతులు కల్పించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, సీనియర్ నాయకులు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి,సహాయ కార్యదర్శులు సి.మహేష్, డి.శ్రీనివాసరావు,నగర కార్యవర్గ సభ్యులు బీసన్న,నల్లన్న,అన్వర్,సోమన్న, నాగరాజు,కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు అభి,అశోక్, ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు, పెద్ద ఎత్తున సీపీఐ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు...

## పి.రంజిత్ బాషా,జిల్లా కలెక్టర్





**కర్నూలు ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్) :** కర్నూలు జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలియజేశారు. బుధవారం నగరంలోని రాజానగర్,బిషప్ సెంట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్,గౌతమి నగర్,గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మార్చి,17వ తేది నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల కోసం 172పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 172 పరీక్ష కేంద్రాలలో 40,776 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. 208మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 208 మంది రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేట్ లో 11మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. 172కేంద్రాలలో ఎలాంటి సంఘటనలు జరగలేదని,మిగతా పరీక్షలు కూడా ప్రశాంత వాతావరణలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ను కలెక్టర్ ఆదేశించారు.

## నందనపల్లి ,మిలటరీ కాలనీ గవర్నమెంట్ హై స్కూల్లో

# పోక్సో యాక్ట్ న్యాయ విజ్ఞాన సదస్సు





**కర్నూలు ప్రతినిధి మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):**న్యాయ సేవా అధికార సంస్థ వారు నందనపల్లి మిలటరి కాలనీ నందు గవర్నమెంట్ హై స్కూల్ లో పోక్సో యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అధితిగా బి. లీలా వెంకట శేషాద్రి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతు అక్కడి పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ పోక్సో కేసుల ను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. ఈ సదస్సు లో న్యాయ వాది శివరాం, ఇంచార్జి హెడ్ మాస్టర్ షఫీ ఉల్లా, టీచర్స్ పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్ భూమి మీదకు చేరుకోవడం పై ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం

**కర్నూలు ప్రతినిధి మార్చి 19 రిపబ్లిక్ న్యూస్**



నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమి మీదకు చేరుకోవడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు..ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన ఒక ప్రకటన ద్వారా వెల్కమ్ టు ఎర్త్ అంటూ సునీతా కు స్వాగతం తెలిపారు.. గతేడాది జూన్ 5వ తేదీన వారం రోజుల పరిశోధనల కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత సంతతికి చెందిన వ్యోమగమి సునీతా విలియమ్స్ అక్కడే చిక్కుకున్నారన్నారు.. ఆమె రాక కోసం దేశ ప్రజలందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురు చూశారని, ఆమె సొంత రాష్ట్రమైన గుజరాత్ లో అయితే యజ్ఞం, పూజలు నిర్వహించారన్నారు.. 9 నెలల తరువాత సునీత తిరిగి భూమి పై కి చేరుకోవడంతో యావత్తు దేశ ప్రజలందరూ సంతోష పడుతున్నారని ఎం.పి తెలిపారు..

# విజిబుల్ పోలీసింగ్ పెంచడం...రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం.

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు ప్రతినిధి మార్చి 19 రిపబ్లిక్ న్యూస్**





విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ద్విచక్రం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తున్నారు.

రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి గత నెల (ఫిబ్రవరి) లో 1,102 కేసులు నమోదు చేశారు. రూ. 4 లక్షల 78 వేల 500 జరిమానా విధించారు.

మార్చి 1 నుండి మార్చి 18 వ తేది వరకు డ్రంకన్ డ్రైవ్ కేసులు 443 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,045 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 1,000/- జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం గట్టి నిఘా కొనసాగుతో%శీ%ది.

గ్రామాలను సందర్శించి సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు లింకప్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే గంటలోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ పోర్టల్ cyber-crime.gov.in లో నమోదు చేయాలని తెలియజేస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

# భూ సమస్యలకు సత్వర పరిష్కారం..- జిల్లా జాయింట్ కలెక్టర్

ఆదోని :: ప్రతినిధి మార్చి 19(రిపబ్లిక్ న్యూస్)

జిల్లాలో రీ సర్వే గ్రామ సభ, రెవెన్యూ సదస్సులలో నమోదైన భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య తెలిపారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , జిల్లా కార్యాలయం అధికారులు, ఎమ్మిగనూరు మరియు ఆదోని తహశీల్దార్లతో కలిసి రీ సర్వే జరిగిన గ్రామాలలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ%శా% రీ సర్వే జరిగిన గ్రామాలలో అధికంగా వచ్చిన ఫిర్యాదులకు గ్రామ



సభలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా రైతుల పట్టా భూములు ఇనాం భూములుగా నమోదవడం వల్ల ఎదురైన సమస్యలను క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు మండలం కడివెల్ల, కిందనతి, ఆదోని మండలంలో కుప్పగల్, దనపురం, నారాయణపురం గ్రామాలలో 303 మంది రైతుల భూ సమస్యలను పరిష్కరించడం జరిగినదని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని తహశీల్దార్ శివరాముడు, ఎమ్మిగనూరు తహశీల్దార్ శేష ఫణి, జిల్లా కార్యాలయం అధికారులు వేణు గోపాల్ శర్మ, వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయకత్వం వల్లే
# అశోక్ లేలాండ్ ప్రారంభమైంది..

## రాష్ట్ర మంత్రి టీజీ భరత్ .. అశోక్ లేలాండ్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి





**కర్నూలు ప్రతినిధి మార్చి 19 రిపబ్లిక్ న్యూస్** చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడం వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పుంజుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ ప్లాంట్ ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ లేలాండ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా తొలి విడతలో 600 మందికి, రెండో విడతలో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలోని 75 ఎకరాల్లో ఈ ప్లాంట్ విస్తరించి ఉందన్నారు. ఈ ప్లాంటులో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో బస్సులకు బాడీ బిల్డింగ్ చేస్తారని చెప్పారు.

# రెండో రోజు ప్రశాంతంగా పది పరీక్షలు

### 15 మంది విద్యార్థులు గైర్హాజరు



**బండి ఆత్మకూరు, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్):-** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల్లో భాగంగా బుధవారం హిందీ పరీక్ష నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి లు తెలిపిన వివరాల ప్రకారం బండి ఆత్మకూరు మండలంలోనీ మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. వీటిలో బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో 197 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 195 మంది హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే మోడల్ స్కూల్లో 20020 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 216 మంది పరీక్షలు రాశారు నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు వివరించారు. సంతజిటూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో 117 మంది విద్యార్థులు పరీక్షలు రాయలసీ ఉండగా 112 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు వీరిలో నలుగురు గైర్హాజరయ్యారు. మొత్తం కలిపి 534 మంది విద్యార్థులు పరీక్షలు రాయ వలసి ఉండగా 523 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వారు చెప్పారు. అలాగే ఐదు మంది ప్రవేట్ విద్యార్థులు పరీక్షలు రాయ వలసీ ఉండగా వారిలో ఒకరు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారని మిగిలిన నలుగురు గైర్హాజరైనట్లు వివరించారు. ఈ పరీక్ష కేంద్రాల్లో పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్లు ఎస్. వెంకటరమణ, సుబ్బి రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డిలు డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో కలిసి పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# ఓంకార క్షేత్రం వెళ్లే రహదారి గుంతలు పూడ్చాలి - సిపిఎం



బండి ఆత్మకూరు, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్):- ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకారం క్షేత్రానికి వెళ్లే దారిలో మణికంఠపురం వద్ద రహదారిపై గుంతలు ఏర్పడటం,నీటి కోతకు గురైన రహదారికి వెంటనే మరమ్మత్తులు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ బుధవారం బండి ఆత్మకూరు మండలం, మణికంఠ పురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు రత్నమయ్య, డేవిడ్, రాజు, సుబ్బరాయుడు, సర్వారెడ్డి, ఏసేపు గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు సమస్యలను సిపిఎం పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓంకారానికి వెళ్లే రహదారి ప్రక్కనున్న తెలుగంగ కాలువ వల్ల రోడ్డు కోతకు గురై పూర్తిగా దెబ్బతిన్నదని మరోవైపు నడిరోడ్డు మీద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు వెంటనే స్పందించి రోడ్లను మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రోడ్డు కోతకు గురికాకుండా సైడ్ గోడ నిర్మించాలని కోరారు. రహదారి ఏర్పడిన గుంతలను పూడ్చివేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే గ్రామంలో సిమెంట్ రోడ్లు ,డ్రైనేజ్, పక్కా బిల్డింగులు ,ఉపాధి పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ నగదు అకౌంట్లో జమ కావడం లేదని సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు వెంక రెడ్డి, గోపి నాయక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పరిరక్షించుకుందాం

### భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి.
### పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్




**నంద్యాల మార్చి 19( రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలో పి డి ఎస్ యు కార్యవర్గం పిలుపులో భాగం గా కామ్రేడ్ .భగత్ సింగ్ ,రాజ్‌గురు సుఖ్‌దేవ్ ల 94 వ వర్ధంతి సభలు పోస్టర్లు బుధవారం అవిష్కరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా పిడిఎస్యు ఉపాధ్యక్షులు షేక్ షాహిద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాతలు అయిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94 వ వర్ధంతి సభలు, సదస్సులు, కాగడల ప్రదర్శనలు ,కొవ్వొత్తుల ర్యాలీ లూ వినుత్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు. మార్చి 23న దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్కులు నూనూగిమీసాల వీరులు పుగబాంబులతో బ్రిటిష్ పార్లమెంట్ ని భయపెట్టిన ధీరులు, ఊరికయ్యను ముద్దాడిన వీరులు అయిన భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవుల 94 వ వర్ధంతి మీ పురస్కరించుకొని జిల్లా లో పలు చోట్ల వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిపూని సభలు,నాటికలు, ర్యాలీ లు వంటివి నిర్వహిస్తున్నామని యువత ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలనిపిలుపునిస్తున్నామన్నారు.దేశం కోసం చిన్న వయస్సులోనే దేశభక్తిని గుండెనిండా నింపుకొని రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి న ధీరులు అన్నారు. వీరి త్యాగాలను నేటి యువత గుర్తించి ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో కడప ఉక్కుని,విశాఖ వుక్కు ఫ్యాక్టరీ ని,ఆంధ్ర ప్రదేశ్ ని కాపాడుకుంటమని అందరికి అందుబాటులో విద్య - ఉపాధి- వైద్యం కోసం పోరాడతామనీ విద్యా ప్రైవేటీకరణ ,కార్పోరేటీకరణ కాశాయికరణకు ,అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమనలకు వ్యతిరేకం గా పోరాడాలన్నారు. సామాజిక అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వవిశ్వవిద్యాలయాలు ఉండాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో సామాజిక అవసరాలు విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వ యూనివర్సిటీలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని ప్రభుత్వ యూనివర్సిటీలు సామాజిక సేవను అందిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని యూనివర్సిటీల అభివృద్ధికి, పరిశోధనకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, విశ్వవిద్యాలయాల్లో సరైన విద్యా బోధన జరగాలంటే టీచర్ల నియామకాలు జరపాలని తెలిపారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ఇచ్చే గ్రాంటులను తగ్గించిందని అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే యుజిసి ఫెలోషిప్ స్కాలర్షిప్ల కోత విధించిందని తెలిపారు. రాష్ట్రాల హక్కుల ను, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్నదని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాష్ట్రాల సమాఖ్యగా భారతదేశం ఉందని వాటి అవసరాలను, అస్తిత్వాన్ని గుర్తించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వ యూనివర్సిటీలను విద్యార్థులే కాపాడుకోవాలని అందుకు బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు .ఉన్నత విద్యారంగాన్ని మరింత వ్యాపారమయంగా మార్చడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రైవేట్ యూనివర్సిటీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు యూజీసీ విచ్చలవిడి అనుమతిలిస్తుందని మరోపక్క పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీల్లో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తున్నారని ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలోపిడిఎస్యు జిల్లా నాయకులు కిరణ్, బాలాజీ,హరి,వంశీ, వినయ్,జీలని,బాలకృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విశృత అవగాహన కార్యక్రమాలు

### ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్న ట్రాఫిక్ పోలీసులు
### ప్రజలకు ట్రాఫిక్ నిభంధనలు, రోడ్డు భద్రత గురించి సులువుగా అర్థం చేసుకునేలా ఆటోలకు ఎల్.ఈ.డి టివిలు అమర్చి
### దృశ్య మాద్యమాల ద్వారా విశృతంగా అవగాహన కార్యక్రమాలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసులు అన్నీ పోలీసు స్టేషన్ ల పరిదిలో స్కూల్,కాలేజీలు,ముఖ్యమైన కూడళ్ళలో పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడమే కాకుండా జిల్లా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆద్వర్యంలో ప్రజలు రోడ్డు ప్రమాదాల గురించి,ట్రాఫిక్ నిభందనలు,రోడ్డు భద్రత నియమాలు సులువుగా అర్థం చేసుకునేలా ఆటోలకు ఎల్. ఈడి టివిలు అమర్చి దృశ్య మాద్యమాల ద్వారా విశృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా రోడ్డు భద్రత నిభందనలు పాటించక మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు,అంగవైకల్యాలు సంభవిస్తున్నాయని కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా ప్రయాణం చేయాలని తెలియజేశారు.



**ట్రాఫిక్ ,రోడ్డు భద్రత నిభంధనలు**




మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకపోవుట వలన జరుగుతున్న ప్రమాదాలు గురించి వివరించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదు. వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించడం జరిగినది. ద్విచక్ర వాహనాలపై వెళ్లే టప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు ధరించాలి. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ప్రయాణికులను రవాణా చేస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకండి. యువకులు అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారో వివరించారు. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, పరిమితికి మించి వాహనాలలో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు.

# నంద్యాల తాలూకా యుపీఎస్
# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




నంద్యాల క్రైం, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల పట్టణ కేంద్రంలోని తాలూకా యుపిఎస్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ నందు గల లాకప్ గదులు, రికార్డులు పోలీస్ స్టేషన్ నందు గల సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. స్టేషన్ నందు గల వివిధ రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తొందరగా ముగించి చార్జి షీట్ కోర్టు నందు దాకలు చెయ్యాలని ఆదేశించారు. స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో ఎక్కువ సి.సి కెమెరాలను అమర్చుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఎక్కువుగా అవగాహన కల్పించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పోలీసులకు అప్పగించిన రౌడీ షీటర్ల వివరాలు అడిగి తెలుసుకుని వారి జీవన స్థితిగతులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి విధులు అడిగి తెలుసుకుని వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు, మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఎవరైనా విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి పాల్గొన్నారు.

# కేజీవీబీ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం..

అమరావతి, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు వెల్లడించారు. మార్చి 22వ తేదీ నుంచి ఈ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 352 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఈ విద్య సంవత్సరానికిగాను 6, 11 తరగతల్లో ప్రవేశాల కోసం.. అలాగే 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. ఈ ప్రవేశ పరీక్ష దరఖాస్తులు మార్చి 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11 వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని శ్రీనివాసరావు పేర్కొన్నారు.అనాథలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు (డ్రాపౌట్స్), పేద ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ, దారిద్య రేఖకు దిగువున (బీపీఎల్) ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలు మాత్రమే ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులు **https://apkgbv.apcfss.in** ద్వారా పొంద వచ్చని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ వస్తుందన్నారు. పూర్తి వివరాలు సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చనని.. ఇతర ఏమైనా సందేహాలకు ఉంటే.. 70751-59996, 70750-39990 నంబర్లకు సంప్రదించాలని అర్హులైన బాలికలకు సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు సూచించారు.

# చిరంజీవికి ముద్దు ఇచ్చిన అభిమాని



తరాలు మారిన మెగాస్టార్ క్రేజ్ ఏమాత్రం తగ్గదు. ఆయన సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతూనే ఉంటాయి. మెగాస్టార్ చిరంజీవి జర్నీ దాదాపు ఐదు దశాబ్దాలుగా సాగుతుంది. చిరంజీవి 1978లో నటుడిగా మారారు. పునాదిరాళ్ళు చిత్రంలో నటించి నటుడిగా మారిన చిరంజీవి ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. మెగాస్టార్‌గా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఇప్పటికీ చిరంజీవి యువకులకి పోటీగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. ఇక ఆయన అభిమాన గణం రోజు రోజుకి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఆయనకి మన ఇండియాలోనే కాదు విదేశాలలోను భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమెరికాలో ఉన్న డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుకొండ మెగాస్టార్ చిరంజీవికి డై హార్డ్ ఫ్యాన్ కాగా, ఆయన తన టెస్లా కారుకు 'మెగాస్టార్' అని వచ్చేలా నంబర్ ప్లేట్ వేయించుకున్నాడు. టోటల్ టెక్సాస్ లో చూస్తే ఈ నంబర్ ప్లేట్ ఉన్న కారు ఇదొక్కటే ఉంటుంది. మనోడు చిరంజీవిపై ఎప్పటికప్పుడు తన అభిమానం చూపిస్తూ ఉంటారు. ఇక చిరంజీవి రీసెంట్‌గా యూకే పార్లమెంట్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడానికి లండన్ వెళ్లారు. ఆయన హీత్రూ విమానాశ్రయంలో దిగగానే, అభిమానులు, తెలుగు ప్రవాసులు చిరుకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడికి భారీగా చేరుకున్నారు. అయితే ఒక మహిళా అభిమాని చిరంజీవి బుగ్గపై ముద్దు పెట్టుకోవడం ద్వారా తన అభిమానాన్ని చాటుకుంది.. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిరంజీవిని ముద్దు పెట్టుకున్న మహిళ కుమారుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "చిన్నప్పుడు, నేను చిరంజీవిని కలవాలని పట్టుబట్టేవాడిని. ఈరోజు, నా తల్లిని అతనిని కలవడానికి తీసుకెళ్లాను" అని రాసుకొచ్చారు. ఈ పిక్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. అయితే మహిళా అభిమాని ముద్దు పెడుతున్న సమయంలో చిరు చిన్న చిరునవ్వు నవ్వడం ఫోటోలో గమనించవచ్చు. ఇక బుధవారం సాయంత్రం చిరంజీవిని యూకే పార్లమెంట్‌లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నారు. నాలుగు దశాబ్దాలుగా సినిమా, సామాజిక సేవకు ఆయన చేసిన కృషికి గాను ఆయనకి ఈ గుర్తింపు దక్కింది.

# వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి



మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.

# పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదల రెండో సినిమా



మెగా డాటర్ నిహారిక కొణిదల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో రెండో సినిమాకు సిద్ధమవుతున్నారు. ఈ బ్యానర్‌లో గతేడాది మొదటి సినిమాగా కమిటీ కుర్రోళ్లు అనే చిత్రం వచ్చిన విషయం తెలిసిందే. నిర్మాతగా నిహారిక తొలి చిత్రంతోనే గ్రాండ్ సక్సెస్ అందుకున్నారు. ఇప్పుడు రెండో సినిమాను ఫిమేల్ డైరెక్టర్ మానస శర్మతో చేయబోతున్నారు.మానస శర్మ గతంలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో క్రియేటివ్ డైరెక్టర్ గా 'ఒక చిన్న ఫ్యామిలి స్టోరీ' (జీ5 వెబ్ సిరీస్), అలాగే డైరెక్టర్ గా 'బెంచ్ లైఫ్' (సోనీ లివ్ వెబ్ సిరీస్) చేశారు. ఇప్పుడు మానస శర్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో 3వ ప్రాజెక్టుగా ఫీచర్ ఫిల్మ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# కీర్తి సురేష్.. ఈసారి మరింత రొమాన్స్



తెలుగు సినీ ప్రియులకు జెట్ స్పీడ్ లో దగ్గరైన స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్, గత కొంతకాలంగా తన కెరీర్‌ను భిన్నమైన ట్రాక్ లో హైలెట్ చేసుకుంటోంది. సౌత్‌లో పలు సక్సెస్‌ఫుల్ ప్రాజెక్టులు చేసిన తర్వాత, ఆమె బాలీవుడ్ వైపు అడుగులు వేస్తోంది. 'మహానటి' వంటి క్లాసిక్ హిట్ తర్వాత కీర్తి కెరీర్‌కు భారీ మార్పు వచ్చింది. ముఖ్యంగా, సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా ఇతర పరిశ్రమల్లోనూ తన పరిధిని విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం కీర్తి హిందీలో క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. అందులో గత ఏడాది వచ్చిన 'బేబీ జాన్' అంతగా హిట్ కాలేదు, ఈ సినిమా అట్లీ నిర్మాణంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ నష్టాలను మిగిల్చింది. మరోవైపు 'అక్క' అనే సినిమాలో నటిస్తోంది. ఇందులో రాధికా ఆప్టే, తను ఆజ్మి, దీప్తి సాల్విలతో కలిసి ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రం సౌత్ ఇండియన్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్న మహిళా గ్యాంగ్‌స్టర్స్ కథగా హైలెట్ అవుతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి వచ్చిన టీజర్ కీర్తి పాత్రకు మంచి హైప్ క్రియేట్ చేసింది. ఇదిలా ఉంటే, కీర్తి ఇప్పుడు బాలీవుడ్‌లో కొత్త కోణాన్ని ఎక్స్‌ప్లోర్ చేయడానికి సిద్ధమవుతోంది. రీసెంట్‌గా ఆమె ఒక రొమాంటిక్ కామెడీ సినిమాలో నటించేందుకు చర్చలు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. గతంలో ఆమె 'నేను శైలజ', 'నేను లోకల్', 'రంగ్‌దే' వంటి సినిమాల్లో లవబుల్ పాత్రలు పోషించి, ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా అలాంటి ఫన్ అండ్ లైట్‌హార్టెడ్ పాత్రను చేయబోతోందని తెలుస్తోంది. సినిమా కథ, ఇతర నటీనటుల వివరాలు ఇంకా రివీల్ చేయలేదు కానీ, ఇది ఆమెకు హిందీ మార్కెట్‌లో మంచి అవకాశంగా మారవచ్చనే అంచనాలు ఉన్నాయి.గతంలో కంటే ఈసారి రొమాంటిక్ డోస్ కాస్త ఎక్కువగానే ఉంటుందట. కీర్తి కెరీర్‌లో లేటెస్ట్ మార్పులు చూస్తుంటే, ఆమె తెలుగులోనే కాకుండా తమిళం, హిందీలోనూ తన స్థాయిని పెంచుకోవడానికి కృషి చేస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో మరోకొన్ని సౌత్ సినిమాలు కూడా ఉన్నాయి. సౌత్‌లో మంచి కమర్షియల్ సినిమాలే కాకుండా, కంటెంట్ బేస్డ్ ఫిల్మ్స్‌పై కూడా ఫోకస్ పెట్టింది. బాలీవుడ్‌లో తనకు సరైన స్థానం సంపాదించుకోవాలంటే, వరుసగా మంచి కథల్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం.ఈ కొత్త ప్రయోగం కీర్తి సురేష్‌కి ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి. ఇప్పటికే బాలీవుడ్‌లో హిట్ హీరోయిన్ల మధ్య హెల్తీ కాంపిటేషన్ ఉంది. కానీ కీర్తి తన మల్టీ టాలెంటెడ్ పెర్ఫార్మెన్స్‌తో అక్కడ సక్సెస్ అవుతుందా అనే ప్రశ్నకు సమాధానం రాబోయే రోజుల్లో తెలుస్తుంది. మొత్తానికి, రొమాంటిక్ కామెడీతో బాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త కీర్తిని పరిచయం చేసే ప్రయత్నం ఆమె చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# మోహన్ బాబు పుట్టినరోజు... మనోజ్ ఎమోషనల్ పోస్ట్!

మీతో కలిసి ఉండే క్షణాల కోసం ఎదురుచూస్తున్నా అంటూ భావోద్వేగ పోస్ట్ తన తండ్రి, నటుడు మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా కుమారుడు మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్టు పెట్టారు. తండ్రికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ మనోజ్ చేసిన ట్వీట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. మనమంతా కలిసి వేడుకలను చేసుకునే ఈరోజు మీ పక్కన ఉండే అవకాశాన్ని కోల్పోయాం. మీతో కలిసి ఉండే క్షణాల కోసం ఎదురుచూస్తున్నా. లవ్ యూ" అంటూ మనోజ్ భావోద్వేగపూరిత పోస్ట్ పెట్టారు. దీనికి ఒక ఫొటోతో పాటు వీడియోను మనోజ్ జోడించారు. ఇక ఇటీవల మంచు కుటుంబంలో గొడవల కారణంగా మనోజ్, మోహన్ బాబు మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. ఈ వివాదాల నేపథ్యంలో మనోజ్ పెట్టిన ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది.



# మళ్లీ వస్తున్న 'ఆదిత్య 369'



%'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన సినిమా 'ఆదిత్య 369'. ప్రసిద్ధ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించగా, గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీదేవి మూవీస్ సంస్థ నిర్మించిన చిత్రమిది. విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 11న గ్రాండ్‌గా రీ రిలీజ్ చేస్తున్నారు. 'ఆదిత్య 369' రీ రిలీజ్ సందర్భంగా శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ%ూ%"ఈ చిత్రాన్ని 4కెలో డిజిటలైజ్ చేశాం. సౌండ్ కూడా 5.1 క్వాలిటీలోకి మార్చాము. ప్రసాద్స్ డిజిటల్ టీం ఆరు నెలల పాటు శ్రమించి చక్కటి అవుట్ పుట్ ఇచ్చారు. 34 ఏళ్ళ క్రితం జూలై 18, 1991న విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల్లో ఇప్పటికీ ఎంతో క్రేజ్ ఉంది. రీ రిలీజ్ చేస్తామని ప్రకటించగానే ఎంతో మంది విడుదల తేదీ కోసం ఆసక్తిని కనబరిచారు. అప్పట్లో ఇది చాలా అడ్వాన్స్ సినిమా. ఇప్పటి ట్రెండ్‌కి కూడా కనెక్ట్ అయ్యే సినిమా.'ఆదిత్య 369' చిత్రాన్ని నేను నిర్మించడానికి నాకెంతో సహకరించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకి జీవితాంతం రుణపడి వుంటాను. ఇంత గొప్ప ప్రాజెక్టు నాకు ఇచ్చి నిర్మాతగా నన్ను ఎన్నో మెట్లు ఎక్కించిన నందమూరి బాలకృష్ణకి, సింగీతం శ్రీనివాసరావుకి ఇలా రీ రిలీజ్ చేస్తున్నామని చెబితే చాలా ఆనందపడ్డారు. అప్పట్లో నేను కొత్త నిర్మాత అయినా సరే నన్ను నమ్మి ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన బాలయ్య బాబుకి సదా కృతజ్ఞుడిని. శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా%ూ% రెండు పాత్రల్లోనూ ఆయన అద్భుతమైన నటన కనబరిచారు. సినిమాలో చాలా అందంగా కనపడతారు. ఆయన నటనలో రాజసం ఉట్టిపడుతుంది. కథకుడిగా, దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిత్రమిది. ఇటువంటి కథా ఆలోచన ఆయనకు రావడమే కాదు, తెలుగు తెరపై అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ నభూతో నభవిష్యత్ అనే రీతిలో ఈ సినిమాని తీర్చిదిద్దారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానుల ఘరానా మోసం



## ... మినరల్ వాటర్ పేరుతో బోరు నీరు సరఫరా ...... మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు

## .. ఉభయ కర్నూలు నంద్యాల జిల్లాలో లెక్కకు మించి వాటర్ ప్లాంట్లు ..... ప్రజల ఆరోగ్యంతో జలగాటం

**కర్నూలు బ్యూరో, మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్):**

ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలో మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానులు ఘరానా మోసానికి తెర తీశారు. బోరు వాటర్ లో వివిధ రకాల రసాయనాలు కలిపి విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్నారు. ప్రస్తుత సమాజంలో మినరల్ వాటర్ వినియోగం ఎక్కువగా ఉంది. ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలో వాటర్ ప్లాంట్ పుట్టగొడుగు ల్లా పుట్టుకొస్తున్నాయి. మినరల్ వాటర్ కు కలపాల్సిన రసాయనాలు కాకుండా నాసి రకం తక్కువ ధరకు వచ్చే రసాయనాలు కలిపి బోరు వాటర్ ని సరఫరా చేస్తున్నారు. ఇంత మోసం జరుగుతున్న సంబంధిత అధికారులు ఎలాంటి తనిఖీలు చేయకుండా మాములకు అలవాటు పడ్డారు అన్న విమర్శలు సర్వత్రాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం మినరల్ వాటర్ కు ప్రజలు అలవాటు పడ్డారు. హోటల్లో రెస్టారెంట్ లో కూడా వాటర్ వినియోగం ఎక్కువగా ఉండడంతో మినరల్ ప్యాంట్ యజమానులు ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారు.

ఎండలు మండుతున్నాయి. తాగు నీటి కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. డబ్బులు పెట్టి నీటి ని కొనుక్కోవాల్సిన పరిస్థితి ప్రజల అవసరాన్ని ఆస రా చేసుకొని కొందరు నీళ్ల దందాకు శ్రీకారం చుడు తున్నారు.

### నిద్ర మత్తులో అధికారులు

అక్రమ నీటి వ్యాపారం సంబంధిత అధికారులకు తెలిసినా తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలున్నా యి. జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని ప్లాంట్లు ని ర్వహిస్తున్నా పట్టించుకోకపోవడం అనుమానాలకు దారితీస్తోంది. ఉమ్మడిజిల్లాలో 500 పై చిలుకు మినరల్ వా టర్ ప్లాంట్లు, ఆర్వో ప్లాంట్ల పేరుతో నీటి విక్రయా లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక చిన్న గదిలో నిర్వాహకులు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్లాంట్లలో తయారు చేసిన నీటిని 20 లీటర్ల క్యాన్‌కు రూ. 20, కూల్ వాటర్ అయితే రూ. 40 చొ ప్పున అమ్ముతున్నారు. నిబంధనల ప్రకారం మిన రల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఐఎస్ వో స్టాండర్డ్స్ పాటించాలి. కానీ అలా పాటించాలంటే సు మారు రూ. 25 లక్షల నుంచి రూ. 40 లక్షల వరకు పెట్టుబడి అవసరం ఉంటుంది. అయితే చాలా మం ది అంతంత పెట్టుబడి పెట్టలేక తక్కువ ఖర్చుతో నిబంధనలకు విరుద్ధంగా మినరల్ వాటర్, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ నీటి వ్యాపారం చేస్తున్నారు.

ఇష్టారాజ్యంగా శుద్ధజల ప్లాంట్లను నెలకొ ల్పుతున్నారు. నిబంధనలకు తిలోదకాలిస్తూ మినర ల్ వాటర్ పేరిట బోరు నీటిని అమ్ముతున్నారు. అం దినకాడికి దండుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగా టమాడుతున్నారు. తనిఖీలు చేపట్టాల్సిన అధికారు లు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు మాములకు అలవాటు పడడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారను ప్రజలు విమర్శిస్తున్నారు.

### నిబంధనలు తప్పనిసరి పాటించాలి

ఆదునిక యంత్రాల సహాయంతో నీటిని మూడు దశల్లో మినరల్ వాటర్‌గా తయారు చేయాల్సి ఉం టుంది. ముందుగా నీటిని క్లోరినేషన్ చేస్తారు. ఆ నీ టిని ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడబోసి కా ర్బన్, మైక్రాన్ ఫిల్టర్ల ద్వారా శుభ్రం చేయాల్సి ఉం టుంది. తరువాత మరో కంపార్ట్‌మెంట్‌లోకి నీటిని పంపి అల్ట్రా వైలెట్, ఓజోనైజేషన్ ప్రక్రియ ద్వారా ఎ టువంటి సూక్ష్మ క్రిములు లేకుండా మార్చాల్సి ఉం టుంది. చివరి దశలో ఆక్సీజన్ పంపడం ద్వారా ఆక్సీ కరణ జరిపి రంగు, రుచి, వాసన లేకుండా శుద్ధి చే యాలి. అనంతరం ప్రతీ లీటర్ నీటిలో 75 ఎంఎల్ కాల్షియం, 35 ఎంజీ మెగ్నీషియం, 0.3 ఎంజీ ఐరన్ ఉండేలా చూడాలి. క్లోరైడ్ ఒక మిల్లీగ్రామ్ మించకుం డా జాగ్రత్తలు వహించాలి. ఇలా తయారు చేసిన నీ రు వారం రోజుల లోపు వినియోగించాలి. ప్రతి ఆర్ వో ప్లాంట్‌లో ఆహార కల్తీ తనిఖీ భారత ప్రమాణ సంస్థ (ఐఎస్ఐ)లోని 145, 43 సెక్షన్‌ల కింద రిజిస్టర్ కావాలి. అయితే జిల్లాలో ఈ నిబంధనలన్నీ కాగితా లకే పరిమితం కావడం గమనార్హం. పెళ్లిళ్లు, ఇతర కార్యాలలో వాటర్ క్యాన్‌ల వినియోగం పెరిగిపోవ డంతో వ్యాపారులు బోరు నీటిని వ్యాన్లలో నింపి అం దులో కొన్ని రసాయనాలను కలిపి విక్రయిస్తున్నా రనే ఆరోపణలున్నాయి.

### అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు

అనారోగ్యాలకు ప్రధాన కారణం తాగునీరేనని వై ద్యులు చెబుతున్నారు. కాచి, వడబోసి తాగమని స లహా ఇస్తుంటారు. ప్రజలు మినరల్ వాటర్ కు పూర్తిగా అలవాటు పడ్డారు ఒక్కరు కూడా నీళ్లను కాచి వడ పోసి తాగడం లేదు. ఏ నీ ఆశ్రగా చేసుకొని అయితే అందుకు భిన్నంగా మి నరల్ వాటర్ పేరుతో సాధారణ జలాన్ని ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చే రడం మూలంగా అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఉన్నాయి. మినరల్ వాటర్ పేరుతో జరుగుతున్న వి క్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల బారిన పడు తున్నారు. పూర్తిగా శుభ్రం చేయని నీటిలో ఈకొళి బ్యాక్టీరియా, కోళీఫార్మా ఎక్కువగా ఉండటం అనారో గ్యానికి కారణం అవుతుంది. వీటివల్ల టైఫాయిడ్, కా మెర్లు, అతిసారం, కడుపుమంట, గొంతు సంబంధి త వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చె బుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేని వాటర్ ప్లాంట్ ను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ లలో తనిఖీలు నిర్వహించి కచ్చితమైన రసాయనాలు వాడుతున్నారా లేదా ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుకున్నారు.

### మినరల్ వాటర్ పేరుతో. బోరు నీరు సరఫరా

**మినరల్ వాటర్ పేరుతో కొంతమంది వ్యాపారు లు మామూలు నీటిని సరఫరా చేసి అక్రమంగా డ బ్బు సంపాదనకు తెరలేపారు. వేసివి కాలంలో మినరల్ వాటర్ పేరుతో యజమానులు ఘరానా మోసానికి పాల్ పడుతున్నారు. పడుతున్నారు. (బోరు నీరు) ప్లాంట్లు పుట్టగొడుగు ల్లా పుట్టుకొస్తున్నాయి. బోరు నీటికి కొన్ని రసాయనాలు కలిపి మినరల్ వాటర్ పేరుతో అమ్మకాలు జరుపుతున్నా పట్టించుకునే వారులేరు. జిల్లాలో ఎ లాంటి అనుమతులు తీసుకోకుండా చాలా మంది మినరల్ వాటర్ పేరుతో నీటిని విక్రయిస్తున్నారు. అయినా అధికారుల దృష్టికి రాకపోవడం అనుమానా లకు తావిస్తోంది. ఉమ్మడిజిల్లా కేంద్రంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లలో అనేక వాటికి అనుమతులు లేవని తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఉండగా, వాటిలో 90శాతం మేర ఎక్కడా కూడా నిబంధనలు పాటించడం లేదు.**

---

# పరిశ్రమల్లో ప్రమాదాలు తలెత్తకుండా భద్రతా ప్రమాణాలు పాటించండి

### మాక్ డ్రిల్ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులందరూ పాల్గొనండి -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**నంద్యాల ప్రతినిధి, మార్చి 19, రిపబ్లిక్ న్యూస్ :-** పరిశ్రమల్లో ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి జి.బాలరాజు, ఎస్డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు. పరిశ్రమల్లో ఏవైనా చిన్న లోపాల వల్ల ఆన్ సైట్ లో ఏర్పడిన ప్రమాదాన్ని అక్కడే నివారించి ఆఫ్ సైట్ లోకి ప్రమాదం వ్యాపించకుండా తప్పనిసరి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కూడా ఏవైనా అనుకొని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి నుండి ఏ విధంగా బయట పడే అంశాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అగ్నిమాపక శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎలాంటి పరిశ్రమలు ఉన్నాయి, ఏ విధమైన రసాయనాలు తయారు చేస్తారనే అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని జెసి సూచించారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికపుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అకస్మాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేమని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఏకైక మార్గమని జాయింట్ కలెక్టర్ సూచించారు.పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రమాదల నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలని మార్చి 4వ తేదీన నేషనల్ సేఫ్టీ డే లో భాగంగా మార్చి 10వ తేది వరకు నేషనల్ సెక్యూరిటీ వీక్ వారోత్సవాలు నిర్వహించి జిల్లాలో ఉన్న పరిశ్రమల చుట్టూ ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలపై వివిధ






కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ప్రమాద నివారణలో భాగంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం భోపాల్ గ్యాస్ ప్రమాదం ఏ విధంగా జరిగింది, పరిశ్రమల యాజమాన్యాలు పాటించని నియమ నిబంధనలు ఏంటి ? అధికారులు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యల ఉన్న వీడియో ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న భారీ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలను పరిశ్రమల యాజమాన్యాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## గేట్ ఫలితాలలో సత్తా చాటిన తెలుగు విద్యార్థి

అమరావతి, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్):
దేశంలోని ఐఐటీలు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్(గేట్) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో తెలుగు విద్యార్థి సత్తా చాటారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెస్ట్ పేపర్‌లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆమంచర్లకు చెందిన డాక్టర్ సాదినేని నిఖిల్ చౌదరి ఆలిండియా ప్రథమ ర్యాంకుతో మెరిశారు. 100 మార్కులకు గాను 96.33 మార్కులు సాధించారు.ప్రస్తుతం నోయిడాలోని ఎక్స్‌పర్ట్‌డాక్స్ అనే సంస్థలో ఇన్ఫర్మేటిక్స్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఫిబ్రవరి 1,2,15,16 తేదీలలో ఈ పరీక్షలు జరుగగా ఇటీవల ప్రాథమిక కీ విడుదల చేసిన ఐఐటీ రూర్కీ అధికారులు బుధవారం ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 30 సబ్జెక్టులుక గేట్ నిర్వహించిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, సుమారు 80 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు అంచనా. స్కోర్ కార్డులను మార్చి 28 నుంచి మే 31 వరకు డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంచనున్నారు.

### శ్రీ చౌడేశ్వరీదేవికి మాజీ ఎమ్మెల్యే

## బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు





బనగానపల్లె, మార్చి 19, రిపబ్లిక్ న్యూస్ :: బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం నందవరం చేరుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి శ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయం ఈ ఓ గాండ్ల కామేశ్వరీ,, ఆలయ చైర్మన్ పాణ్యం వెంకట కుమార్ రెడ్డి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి కుంకుమార్చన, అర్చన తదితర విశేష పూజలు చేసిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదం అందించి శాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయ ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు ఉప్పరి అజయ్, గణపం పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.
నంద్యాల తాలూకా యుపీఎస్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## సునీతా విలియమ్స్‌కు ఏపి అసెంబ్లీ అభినందనలు

అమరావతి, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్): 9 నెలల పాటు- అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుని భూమ్మీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అభినందనలు తెలిపింది. వీరిద్దరూ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావడం శుభపరిణామమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ బృందం సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ కూడా సునీత విలియమ్స్ బృందానికి అభినందనలు తెలిపింది. సునీత విలియమ్స్ ఈరోజు భూమి పైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు.సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర. వివిధ కారణాల రీత్య ఈసారి ఆమె ఏకంగా 286 రోజులు అంతరిక్షంలో ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో, ఆమె మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారు. ఇది యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని ఏపీ శాసన సభ స్పీకర్ వ్యాఖ్యానించారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు వెనకాడని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమని అన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com